## మెగా డీఎస్సీ తుది 'కీ' విడుదల

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 తుది 'కీ'ని శుక్రవారం విడుదల చేశారు. ఈ ఏడాది జూన్ ఆరు నుంచి జూలై రెండు వరకు 89 విభాగాల్లో డీఎస్సీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల అనంతరం అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు. నిపుణుల బృందం టిని క్షుణ్ణంగా పరిశీలించాక తుది 'కీ' రూపొందించడం జరిగిందని కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు. తుది 'కీ' అధికారిక వెబ్‌సైట్‌లో శుక్రవారం రాత్రి నుంచి అందుబాటులో ఉంటుందని, దీనిపై ఇక ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబోమని ఆయన స్పష్టం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**అమరావతి, ఆంధ్రప్రభ:** ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అర్హులైన వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల విద్యా సంచాలకులు విజయరామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాలను స్వీయ నామినేషన్, రికమండేషన్, ప్రతిభ ఆధారంగా మూడు కేటగిరీల్లో ఎంపిక చేయనున్నట్లు వివరించారు. పదేళ్ల అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని, ఈనెల 8లోగా ఆయా డివిజన్ ఉప విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు.

## ఏడేళ్ల తర్వాత ఏపీకి ప్రో కబడ్డీ లీగ్

- 29న విశాఖలో తొలి మ్యాచ్‌తో 12వ సీజన్ ప్రారంభం



**అమరావతి, ఆంధ్రప్రభ:** ఏడేళ్ల తర్వాత ఏపీకి ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్) తిరిగి రావడం సంతోషకరమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. వైజాగ్ వేదికగా పీకేఎల్ 12వ సీజన్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ జట్ల మధ్య ఈనెల 29న తొలి మ్యాచ్ ప్రారంభించబోవడం శుభపరిణామమని ఆయన వెల్లడించారు. 2018లో ఆంధ్ర ప్రదేశ్‌లో చివరిసారిగా జరిగిన 6వ సీజన్‌లో క్రీడాభిమానులు, వీక్షకులు అత్యంత అనుభూతిని పొందారని ఆయన తెలిపారు. విశాఖలో జరగబోయే 12వ సీజన్ కూడా ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 12వ సీజన్ కూడా సరికొత్త అధ్యాయంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సహకరిస్తుందని, ప్రో కబడ్డీ లీగ్‌ను ఏపీలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు, అసోసియేట్ పార్టనర్స్, స్పాన్సర్లకు అన్ని విధాలా సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బాలపురస్కార నామినేషన్ల గడువు పొడిగింపు

**అమరావతి, ఆంధ్రప్రభ:** వివిధ రంగాలలో పిల్లల అసాధారణ విజయాలను గుర్తించి వారిని అభినందించడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ వంటి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును బహూకరంచనుందని కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి త్రిప్తి గుర్హ తెలిపారు. యువతకు మార్గదర్శకత్వం వహించడానికి ఏర్పాటు చేసిన ఈ అవార్డును ధైర్యం, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళ సంస్కృతి సైన్స్ టెక్నాలజీ అనే నాలుగు విభాగాల కింద అందించనున్నారు.

ఈ రంగాలలో నైపుణ్యం, అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు (జూలై 31, 2025 నాటికి) నామినేషన్ స్వీకరణకు గడువు ఉండగా, దాన్నిఆగస్టు 15వరకు పొడిగిస్తూ సంబంధిత మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవార్డు ఎంపిక ప్రక్రియను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇతర సంబంధిత సంస్థల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారని, నామినేషన్లు సిఫార్సులు ఆన్‌లైన్‌లో భారత ప్రభుత్వం రూపొందించిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారని త్రిప్తి గుర్హ స్పష్టం చేశారు.

## రిమాండ్ విధింపులో మేజిస్ట్రేట్‌లకు గైడ్‌లైన్స్‌లో సవరణ

**అమరావతి, ఆంధ్రప్రభ:** రిమాండ్ విధింపులో మేజిస్ట్రేట్లకు మార్గదర్శకాలను నిర్దేశిస్తూ గత నెల 5న జారీ చేసిన సర్క్యులర్‌ను సవరిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ తాజాగా సర్క్యులర్ జారీ చేశారు. గతంలో జారీ చేసిన తమ ఆదేశాలను పాటించకుంటే తీవ్రంగా పరిగణించి కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామన్న గత సర్క్యులర్‌లోని అంశాన్ని తాజాగా తొలిగించింది. అన్నీ కేసుల స్థానంలో సోషల్ మీడియా పోస్టులు, ఏడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడే కేసుల్లో అర్నేష్ కుమార్, ఇమ్రాన్ పత్రాప్ గాది కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని గత సర్క్యులర్‌లో పేర్కొన్న అంశాన్ని సవరిస్తూ కేవలం సోషల్ మీడియా పోస్టులే కాకుండా ఏడేళ్ల కన్నా తక్కువ శిక్షపడే అన్నీ కేసుల్లో కూడా అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్, ఇమ్రాన్ పత్రాప్ గాది వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను విధిగా అమలు చేయాల్సిందేనని మేజిస్ట్రేట్లను అదేశించింది. ఇమ్రాన్ ప్రతాప్ గాది కేసులో సుప్రీంకోర్టు ఆదేశానుసారం 3 నుంచి 7 ఏళ్ల వరకు శిక్ష పడే విచారణకు స్వీకరించదగ్గ నేరాల్లో పోలీసులు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 173(3)ను అనుసరించేలా చూడాలని పేర్కొంది. రిమాండ్ విధించే ముందు పోలీసులు అర్నేష్ కుమార్, ఇమ్రాన్ పత్రాప్ గాది కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించారా లేదన్నది మేజిస్ట్రేట్‌లు పరిశీలించాలని స్పష్టం చేసింది. ఈ విషయంలో గతంలో జారీ చేసిన సర్క్యులర్‌లోని గైడ్‌లైన్స్ అమలు చేయాల్సిందేనని, లేకుంటే శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.

# నేతన్నలకు ఉచిత విద్యుత్

(మూడవ పేజీ తరువాయి)

చేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలుతో మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు అమలు చేసినట్లయింది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్... చేనేత కార్మికులకు అండగా ఉంటా మని గతంలో భరోసానివ్వగా. ఆ మాటకు కట్టుబడు తూ, చేనేతలకు లబ్ధి కలిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. నేత్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చారు. ఈ పాలసీ ద్వారా 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయిం చారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. మొదటి ఏడాది పెన్షన్ల రూపంలోనే రూ.370.89 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ.5 కోట్లు, 2025-26లోనూ త్రిఫ్ట్ పథకానికి మరో రూ.5 కోట్లు కేటాయించారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు.



### మంత్రి సవిత హర్షం

నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం వర్తింప జేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత విద్యుత్ పథకం వల్ల చేనేత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు మేలు కలిగేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోం దన్నారు. నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కలిగించేలా పలు ఒప్పందాలు చేసుకున్నారన్నామన్నారు. త్వరలోనే చేనేత సహకార సంఘాల ఎన్నికలకు నోటిఫికేష్ విడుదల చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విభేదాలు సృష్టించడం తగదు

- నిబంధనలు అనేవి ఇరు రాష్ట్రాలకు వర్తిస్తాయి..
- ప్రతి ఏటా 3వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది
- వరదల సమయంలో 200 టీఎంసీలు మాత్రమే అదుపు చేయగలుగుతున్నాం
- మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు, ఆంధ్రప్రభ:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విభేదాలు సృష్టించడం బిఆర్ఎస్ పార్టీకి తగదని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను మంత్రి రామానాయుడు తీవ్రంగా ఖండించారు. 1975 నుండి 2024 మధ్య సుమారు 50 ఏళ్లలో సుమారు 1,50,000 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోయింది అన్నారు. ప్రతి ఏడాది 3 వేల టిఎంసిల నీరు బంగాళాఖాతంలో కలుస్తుందని, వీటిలో కేవలం 200 టీఎంసీలు నీటిని వరదల ద్వారా వస్తున్న నీటిని మనం అదుపు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు అనేవి ఉభయ రాష్ట్రాలకు వర్తిస్తాయని కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ ఏడాదిలో సుమారు 6 టిఎంసిల నీరు




సముద్రంలో కలిసిందని మంత్రి మీడియాకు వివరించారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై 2016లో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఎపెక్స్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ గోదావరి మిగులు జలాలను కృష్ణ రాయలసీమ ప్రాంతాలకు తరలించినట్లయితే అక్కడి ప్రజలకు కూడా సాగునీరు తాగునీరు అందుతుందని, రాయలసీమను రతనాలసీమగా చేస్తామని అప్పట్లో కెసిఆర్ అన్న వ్యాఖ్యలను మంత్రి రామానాయుడు గుర్తు చేశారు.

2016 నుండి 2024 మధ్య సమయంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి సమ్మక్క సాగర్, కాళేశ్వరం ప్రాజెక్ట్, బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌరవెల్లి తదితర ప్రాజెక్టుల ద్వారా సుమారు 296 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగివున్న ప్రాజెక్టులకు జి ఆర్ ఎం బి, ఎపెక్స్ నుండి ఎటువంటి అనుమతులు లేనప్పటికీ, తాము ఎప్పుడూ కోర్టుకు వెళ్లలేదని, వీటికి సంబంధించిన పనులు కూడా 60 శాతం వరకు పూర్తయ్యాయని వీటి గురించి తామెప్పుడు వ్యతిరేకంగా ఆలోచనలు చేయలేదని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు ససస్ శ్యామలంగా ఉండాలని అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కూటమి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి రామానాయుడు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## సింహగిరిపై శ్రావణశోభ

- మాడవీధుల్లో శ్రీమహాలక్ష్మి తిరువీధి
- బంగారు చీరలో కన్యకాపరమేశ్వరి
- స్వర్ణపుష్పాలతో విశేష పూజలు



**విశాఖపట్నం, ఆంధ్రప్రభ బ్యూరో:** శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా సింహగిరి భక్తులతో సందడిగా మారింది. తెల్లవారు జామున సింహాద్రి నాథుడు, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను సర్వాభరణాలుతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం సింహవల్లి, చతుర్భుజ తాయార్ల సన్నిధిలో లక్ష కుంకు మార్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సాయంత్రం శ్రీమహాలక్ష్మిని సర్వాభరణాలుతో అందంగా అలం కరించి మాడవీధుల్లో తిరువీధి మహో త్సవం నిర్వహించారు. మంగళహార తులతో భక్తులు అమ్మవారిని స్వాగతించి దర్శించుకున్నారు.

### బంగారుచీరలో కన్యకాపరమేశ్వరి

విశాఖ పాతనగరంలో కొలువున్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తకోటి ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బంగారు చీరతో అందంగా అలంకరించారు. ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు తెల్ల వారు జామున శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ వివిధ రకాల పండ్ల రసాలతో సహా 108 ద్రవ్యములతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించారు. 108 బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించినట్లు దేవా లయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలి పారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక లలితసహస్రనామ పారా యణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆర్.బి.బి.కుమారశర్మ నేతృ త్వంతో సుమారు 250మందికి మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ నన్ను ఎన్‌కౌంటర్ చేయాలనుకుంది

### తెలంగాణ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను ఎన్‌కౌంటర్ చేయాలని ప్రయత్నించిందని ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోప ణలు చేశారు. ఈ మేరకు తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్షి తులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని తెలి పారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయ త్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు.తమ వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్ర లు చేసిందని, లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం "నన్ను, నాతో పాటు ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసు కెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. నా గురించి ఆ పోలీసు అధికారికి తెలియదు. ఆ పోలీ సు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తామని చెప్పా డు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని. ఉరకడం ఎం దుకు సార్.. ఇక్కడే కాల్చేయండి. అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలన్నదే మా కల.. ఇక్కడే చం పేయండి. అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలో చన లో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడు తున్నా రేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు నన్నుఅడిగారు. దాదాపు రెండు గంటల పాటు మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేదని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని మీడియా ఛానళ్లకు ఆ పోలీసే స్వయంగా "రాజా సింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు." అని లీక్ చేశారు. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు. అలా ఎన్‌కౌంటర్ నుంచి బయట పడ్డాం అని సంచలన విషయాలు బయటపెట్టారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి హాకీ పోటీలు

**కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి:** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 15వ జాతీయ స్థాయి హాకీ పోటీలు అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. జిల్లా క్రీడా మండలి మైదానంలో 12రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు 28 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరయ్యారు. డీఎస్ఏ క్రీడా మైదానంలోని హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి కలెక్టర్ షన్మోహన్, ఎస్పి బిందుమాధవ్, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం హాకీ పోటీల ప్రారం భోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాతీయ పతాకాన్ని, హాకీ ఇండియా పతాకాన్ని హాకీ ట్రిపుల్ ఒలింపియన్ ఆశంత్రా లాక్ర, రాష్ట్ర పతాకాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఇప్పటివరకు వచ్చిన 18 హాకీ జట్లతో ఘనంగా మార్చ్ పాస్ట్ పెరేడ్ జరిగింది. ఆతిథ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమహిళా జట్టు క్రీడాకారిణి లక్ష్మి ప్రసన్న క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్‌ను విజయవంతం చేస్తామని పాల్గొన్న అన్ని జట్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్ 2025ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి బెలూన్లను ఎగురవేసారు.







### ఉత్కంఠ భరితంగా

శుక్రవారం ప్రారంభమైన 15వ జాతీయ జూనియర్స్ మహిళల హాకీ పోటీలలో భాగంగా తొలిరోజు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఏ డివిజన్లో గోయన్స్ హాకీ, జమ్మూ కాశ్మీర్ జట్లు తలపడగా గోయన్స్ హాకీ జట్టు 2-1గోల్స్ తేడాతో విజయం సాధించింది. అలాగే తెలంగాణ, గుజరాత్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 4గోల్స్ చేయగా తెలంగాణా కేవలం ఒక గోల్ మాత్రమే చేసి ఓటమిపాలైంది. మిజోరామ్, రాజస్థాన్‌ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో మిజోరాం జట్టు అత్యధికంగా 12 గోల్స్ సాధించగా రాజస్థాన్ జట్టు ఒక్క గోల్‌ను కూడా చేయలేక చతికిలబడింది. బి డివిజన్లో మణిపూర్, కేరళ మధ్య జరిగిన పోటీలో మణిపూర్ 5గోల్స్ సాధించగా కేరళ జట్టు ఒక్క గోల్‌ను కూడా చేయలేక చేతులెత్తేసింది. అలాగే అస్సాం, పాండుచ్చేరిల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో అస్సాం 5తో పాండిచ్చేరిపై విజయం సాధించింది. హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌ను అరుణాచల్ ప్రదేశ్ 4గోల్స్ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్ 6 గోల్స్ సాధించగా హిమాచల్ ప్రదేశ్ 2గోల్స్ మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ, హాకీ అసోసియేషన్ ఆఫ్ బీహార్ మధ్య జరిగిన మ్యాచ్లో ఆరు గోల్స్ సాధించిన ఢిల్లీ జట్టు బీహార్‌పై విజయం సాధి ంచింది. ఈ మ్యాచ్‌లో బీహార్ క్రీడాకారిణులు 3గేల్స్ చేయగలిగారు.

# పర్యాటకంపై సైబర్ పంజా

- ఎట్టకేలకు ముఠా గుట్టు రట్టు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్ట్ చేసిన బాపట్ల జిల్లా పోలీసులు
- రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితుల అరెస్టు





**బాపట్ల, ఆంధ్రప్రభ బ్యూరో:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకునే అప్లికేషన్లు వస్తూ ఉన్న క్రమంలో నకిలీ వెబ్ సైట్ అంతకన్నా వేగంగా వస్తున్నాయి. ప్రజల నమ్మకాన్ని క్యాష్ చేసుకోవటానికి మోసగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త దారులు వెతుకుతూనే ఉన్నారు. ఆధ్యాత్మికం.. పర్యాటకం వీటి కోసం ప్రజలు ఖర్చుకు వెనకాడకుండా ఖర్చు పెడతారు. దీనిని సైబర్ నేరగాళ్లు ప్రజల అవసరాలను క్యాష్ చేసుకుంటున్నారు.పర్యాటక పుణ్యక్షేత్రాల ముసుగులో నకిలీ వెబ్సైట్లు సృష్టించి ప్రజల్ని మోసం చేసిన నిందితులను బాపట్ల జిల్లా పోలీసులు పట్టుకున్నారు. కొన్ని నెలలుగా సైబర్ నేర వ్యవహారం కొనసాగుతూ వస్తోంది. దీన్ని పసిగట్టిన పోలీసులు ఎట్టకేలకు ఆ ముఠాను పట్టుకున్నారు. నకిలీ వెబ్‌సైట్ల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న ముఠా గుట్టును బాపట్ల పోలీసులు రట్టు చేశారు సూర్యలంకలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న హరిత రిసార్ట్స్‌కి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించి, పర్యాట కులను మోసం చేసిన ఈ నిందితుల వివరాలను వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం, త్రయంబకేశ్వర్ దేవస్థానం పేర్లతో నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భక్తులను మోసం చేశారు. రాజస్థాన్‌లోని పహారి పోలీస్ స్టేషన్, జుహేరా పోలీస్ స్టేషన్‌లలో కూడా ఈ ముఠాపై కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మొత్తం 127 ఫిర్యాదులు నమోదయ్యాయి. బాపట్ల సూర్యలంక హరిత రిసార్ట్స్ పేరుతో నకిలీ వెబ్‌సైట్ల 49 మందిని మోసం చేశారు. దేశవ్యాప్తంగా ఈ ముఠా తమ కార్యకలాపాలను విస్తరిస్తూ వస్తుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ కర్ణాటక, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్,ఒడిశా, హర్యానా జార్ఖండ్, తమిళనాడు, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్లో ఈ ముఠా ప్రజలను మోసం చేసింది. రాజస్థాన్ కు చెందిన పరజీత్, బిట్టూ, ఈ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడీ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి దీనిమీద నిఘా పెట్టారు. ఒక బృందంలో బాపట్ల రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఉన్నారు. మరొక బృందానికి ఐటీ కోర్ టీం ఎస్సై నయాబ్ రసూల్ పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది.

జిల్లా ఎస్పీ తుషార్ దూడీ మాట్లాడుతూ నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. హరిత రిసార్ట్స్ పేరుతో నకిలీ వెబ్‌సైట్లు -49, తిరుమల, శ్రీశైలం, త్రయంబకేశ్వర్ దేవస్థానాల నకిలీ వెబ్‌సైట్లు-11, మేరు మహాదేవ్ రిసార్ట్ పేరుతో-2, ఇతర హోటల్ గదుల బుకింగ్‌ల మోసాలు - 12,ఓఎల్ఎక్స్ స్కామ్‌లు, ఫేక్ ఐడెంటిటీలు, యూపీఐ మోసాలు తదితర ఇతర ఆన్‌లైన్ మోసాలు-52 చేసినట్లు గుర్తిం చారు. ఈ సైబర్ నేరగాళ్లపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ-59, మహారాష్ట్ర-14, ఉత్తరప్రదేశ్-12, రాజస్థాన్-9, కర్ణాటక-8, ఢిల్లీ-5, పంజాబ్-4, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలలో 3,హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాలలో 2, బీహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లలో ఒక్కొకటి చొప్పున నమోదయాయని తెలిపారు. ఇప్పటివరకు వివిధ వ్యక్తుల వద్ద నుండి సుమారు రూ.50 లక్షలు లూటీ చేసినట్లు గుర్తించారు. రాజస్థాన్ రాష్ట్రానికి పరంజీత్, బిట్టూలను అరెస్టు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడీ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఒక బృందంలో బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఉన్నారు. మరొక బృందానికి ఐటీ కోర్ టీం నయాబ్ రసూల్ నాయకత్వం వహించారు. ఈ ముఠా దేశవ్యాప్తంగా పర్యాటక మరియు దేవస్థానాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి ప్రజలను మోసం చేస్తుండగా, సమన్వయా పోర్టల్ల సహాయంతో వారి బ్యాంకు వివరాలు పరిశీలించగా, మొత్తం 127 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు దాఖలయ్యాయని తేలింది. మొత్తం రూ.46 లక్షల వరకు మోసం చేశారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ప్రజలను అప్రమత్తం చేస్తూ, నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


**NELCAST LIMITED**

CIN : L27109AP1982PLC003518

**Regd. Office:** 34, Industrial Estate, Gudur - 524 101. **Tel:** 08624 - 251266.
**Fax:** 08624 - 252066. **Website:** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక**

(₹ లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన 3 నెలలు | | | ముగిసిన సం॥ | ముగిసిన 3 నెలలు | | | ముగిసిన సం॥ |
| | | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
| | | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 33599.70 | 33436.37 | 30232.94 | 126878.58 | 33599.70 | 33436.37 | 30232.94 | 126878.58 |
| 2 | నికర లాభం /(నష్టం) (పన్నుకు ముందు మరియు సాధారణ కార్యకలాపాల నుండి) | 1659.99 | 1819.00 | 813.30 | 4553.67 | 1659.99 | 1819.00 | 813.30 | 4553.67 |
| 3 | పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణమైన అంశాల * నుండి ) | 1659.99 | 1819.00 | 1018.41 | 4930.03 | 1659.99 | 1819.00 | 1018.41 | 4930.03 |
| 4 | పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణమైన అంశాల* నుండి ) | 1250.49 | 1354.33 | 795.52 | 3729.19 | 1250.49 | 1354.33 | 795.52 | 3729.19 |
| 5 | పన్ను తరువాత మొత్తం సమగ్ర లాభం | 1244.25 | 1379.61 | 792.00 | 3718.35 | 1244.25 | 1379.61 | 792.00 | 3718.35 |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/- చొప్పున పూర్తిగా చెల్లించినది) | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 | 1740.02 |
| 7 | ఇతర ఈక్విటీ (ఆడిట్ చేసిన ఆస్తి, అప్పుల పట్టికలో చూపిన విధంగా) | | | | 53549.40 | | | | 53549.40 |
| 8 | ప్రతి వాటా ఆర్జనలు రూ. 2/- చొప్పున (త్రైమాసికాల కొరకు ఇపిఎస్ వార్షీకరించబడనిది) | | | | | | | | |
| | బేసిక్ | 1.44 | 1.56 | 0.91 | 4.29 | 1.44 | 1.56 | 0.91 | 4.29 |
| | డైల్యూటెడ్ | 1.44 | 1.56 | 0.91 | 4.29 | 1.44 | 1.56 | 0.91 | 4.29 |

గమనిక :
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు 2015 యొక్క 33వ నిబంధన ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల సవివర నమూనా యొక్కసారాంశం పైన తెలుపబడినది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు: www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.nelcast.com నందు లభించును మరియు పైన ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయుట ద్వారా కూడా పొందవచ్చును.

* భూమి అమ్మకంపై లాభం కారణంగా కంపెనీ అసాధారణమైన అంశాలు కలిగి ఉంది.
30, జూన్ 2025తో ముగిసిన త్రైమాసికానికి 0/-, 31 మార్చి 2025తో ముగిసిన త్రైమాసికానికి 0/-, 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికానికి రూ. 205.11 లక్షలు మరియు 31 మార్చి 2025తో ముగిసిన సంవత్సరానికి రూ. 376.36 లక్షలు.

For Nelcast Limited

Place: Chennai
Date : 31.07.2025

P. Deepak
Managing Director